విశాలాంధ్ర
చందా వివరాలు

	విజయవాడద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

ఆదివారం సంచిక 18 పైసలు

దిన పత్రిక
15 పైసలు

VISALAANDHRA Phone No. 75301

ఉదయం

*** Regd No. 203

విశాలాంధ్ర

204256

పంపుటి 23 సంచిక 199

విజయవాడ 16-10-73 మంగళవారం

4 పేజీలు 15 పైసలు

Dept of Public Relations, Hyd

బీరేంద్ర బెంగుళూరు రాక

బెంగుళూరు, అక్టోబరు 15

ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న నేపాల్ రాజు బీరేంద్ర నేడు సతీసమేతంగా బెంగుళూరు వచ్చారు విమానాశ్రయంలో మైసూరు ముఖ్య మంత్రి, గవర్నరు ప్రభృతులు నేపాల్ రాజ దంపతులకు స్వాగతం యిచ్చారు.

సినాయ్ రంగంలో ఈజిప్టు సేనల పురోగమనం

సిరియా రంగంలో ఇజ్రాయిల్ దళాలను తిప్పికొట్టినట్లు డమాస్కస్ రేడియో ప్రకటన

పౌర ప్రాంతాలపై ఇజ్రాయిల్ బాంబుదాడులు

కైరో, అక్టోబరు 15

నేడు ఈజిప్టు సైనికులు సినాయ్ రంగంలోని అన్ని ప్రాంతాల్లో ప్రతిఘటిస్తున్న శత్రుసేనలను వెనక్కి నెట్టుకుంటూ శరవేగంగా ముందుకు చొచ్చుకుపోతున్నారు సినాయ్ రంగమంతటా అనేక కొత్త ప్రాంతాలను ఆక్రమించుకున్నారు.

ఈజిప్టుదళాల పురోగమనాన్ని ఇజ్రాయిల్ దళాలు నిలవరించలేకపోతున్నాయి

ఈజిప్టు దళాలు సినాయ్ రంగంలో నిన్న పాక్షికంగా దాడి ప్రారంభించిన విషయం పాఠకులకు తెలిసిందే.

పశ్చిమసినాయ్ యుద్ధం ప్రారంభమైన నదిరోజుల నుంచి సినాయ్ రంగంలో నేడు జరిగినంత తీవ్రయుద్ధం ఎప్పుడూ జరగలేదని అల్‌అహ్రామ్ పత్రిక సైనిక విలేకరి తెలుపుతున్నారు

సినాయ్ రంగంలో పరిస్థితి ఇలా వుండగా సిరియా రంగంలో మూడువైపుల నుంచి ముందుకు వస్తున్న ఇజ్రాయిల్ దళాలను నేడు సిరియా దళాలు జయప్రదంగా వెనక్కు త్రిప్పికొట్టినట్లు వార్తలందాయి

"ఈజిప్టు సైనికాధికార్లు అత్యంత అద్భుతంగా పోరాటం నిర్వహిస్తున్నారు. త్రివిధ దళాల మధ్య సంపూర్ణ సమన్వయం సాధించుకుంటూ వారు సేనలను ముందుకు నడిపిస్తున్నారు." అని అల్‌అహ్రామ్ సైనిక విలేకరి వివరించారు

త్రివిధ దళాల మధ్య సంపూర్ణ సమన్వయం వున్న పరిణామంగానే ఈజిప్టు దళాలు తాము గతంలో నష్టపోయిన ప్రాంతాలను విముక్తి చేసుకుంటూ ముందుకు దూసుకు పోతున్నాయని అయన తెలిపాడు.

ఇది ఇలా వుండగా ఆక్రమిత ప్రాంతంలోని ప్రతి అంగుళాన్ని విముక్తి చేయడమే తమ అంతిమ లక్ష్యమని ఈజిప్టు ప్రభుత్వం నేడొక ప్రకటనలో స్పష్టీకరించింది

టెల్‌అవీవ్ ప్రకటన

గతరాత్రి ఈజిప్టుకు చెందిన రాడ్ గరీబ్ హార్బర్‌పై తమ నౌకలు దాడిచేసి శత్రువుకు 'విశేష నష్టం కలిగించాయని నేడు ఇజ్రాయిల్ సైనికాధికార్లు టెల్ అవీవ్‌లో ప్రకటించారు రాడ్ గరీబ్ అనే ఈ రేవుపట్టణం దక్షిణ ముఖద్వారానికి 135 కిలోమీటర్ల దూరంలో ఉంది

ఇరాక్‌లో రిజర్వు దళాలు

ఈ రోజు ఇరాక్ ప్రభుత్వం తన రిజర్వ్ దళాలన్నింటిని సంసిద్ధంగా వుంచింది.

బాగ్దాద్ రేడియో సైనికులు తెలిపింది.

ఇజ్రాయిల్ ఒప్పుకోలు

సూయెజ్ కాలువ పొడవునా ఈజిప్టు దళాలు 3 నుంచి 6 కిలోమీటర్ల ప్రాంతాలను వశపరచుకున్నాయని ఇజ్రాయిల్ సైనికాధికార్లు నేడు స్వయంగా ఒప్పుకున్నారు అయితే తమ కొత్త రక్షణ శ్రేణిని భగ్నం చేయడానికి ఈజిప్టు దళాలు చేసిన ప్రయత్నాలు విఫలమై పోయాయని వారు చెప్పుకున్నారు.

నిన్న సినాయ్ రంగంలో పాక్షికదాడి ప్రారంభమయ్యాక పాయంత్రానికే ఆ రంగంలో 16 కిలోమీటర్ల మేరకు ముందుకు సాగామని ఈజిప్టు సైనికాధికార్లు ప్రకటించారు,

ఫ్రాన్స్ విజ్ఞప్తి

పారిస్, అక్టోబరు 15

కాము లిబియాకు ఇచ్చిన మిరేజ్ విమానాలు సినాయ్ యుద్ధరంగంలో పాల్గొంటున్నాయని వస్తున్న వార్తలు నిజమా? కాదా? అన్న విషయాన్ని తమకు తెలపవలసిందిగా నేడు ఫ్రాన్స్ ప్రభుత్వం లిబియా ప్రభుత్వాన్ని కోరింది.

సినాయ్ రంగంలో రెండు మిరేజ్ విమానాలను కూలగొట్టామని మొన్న ఇజ్రాయిల్ సైనికాధికార్లు ప్రకటించారు

ఈ విషయమై వెంటనే తమకు వివరాలు అందచేయవలసిందిగా ఫ్రాన్స్ ప్రభుత్వం లిబియాను కోరింది.

కిసింగర్‌తో నిక్సన్ చర్చలు

ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాపై

వాషింగ్టన్, అక్టోబరు 14

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడు విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్‌తో గంటసేపు చర్చలు జరిపారు

ఇజ్రాయిల్‌కు మరికొన్ని టాంకులు, జెట్ ఫైటర్లు సరఫరా చేయడానికి తీసుకోవలసిన నిర్ణయం విషయమై వారు చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది

పశ్చిమసినాయ్ యుద్ధంలో నష్టాలను భర్తీ చేయడానికి ఇజ్రాయిల్‌కు ఫాంటమ్ యుద్ధ విమానాలు, టాంకులు తిరిగి సరఫరాచేసేందుకు మొన్న శుక్రవారమే నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు నిన్న వెల్లడించాయి అయితే నేడు నిక్సన్ తో చర్చలు జరిపిన వైట్ హౌస్ నిర్వాహి ప్రధాన అధికారి అలెగ్జాండర్ హేగ్ ఆ విషయంపై వ్యాఖ్యానించడానికి నిరాకరించాడు.

'సమతూకం' వాదన

'పశ్చిమసినాయ్‌లో సమతూకం నిలవడానికి ప్రయత్నిస్తున్నాము నౌకలను పంపుతూనే ఉన్నాము ప్రస్తుత పరిస్థితిలో అక్కడ అత్యవసరంగా కావలసిన ఎంతరా లేమిటి? అన్న విషయాన్ని ప్రత్యేకించి పరిశీలిస్తాం." అని ఆయన వ్యాఖ్యానించాడు.

"ఇజ్రాయిల్ పెద్ద మూల్యం చెల్లించింది"

అబ్బాఎబన్ అంగీకారం

న్యూయార్క్, అక్టోబరు 15

యుద్ధం ప్రారంభమయిన రక్షాత ఇజ్రాయిల్ పెద్ద మూల్యాన్ని చెల్లించిందని ఇజ్రాయిల్ విదేశాంగమంత్రి అబ్బాఎబన్ నిన్న ఇక్కడ అంగీకరించారు.

ఇజ్రాయిల్‌కు తోడ్పాటు ప్రకటించేందుకు ఇక్కడ జరిగిన ప్రదర్శనలో మాట్లాడుతూ చివరకు విజయాన్ని ఇజ్రాయిల్‌యే సాధిస్తుందన్నాడు.

సంక్షోభంపై యూ నంవత్సరం చివరలో మూడవ సంప్రతింపులకు అవకాశం వున్నప్పటికీ ఈజిప్టు, సిరియాలు ఇజ్రాయిల్‌పై దాడి చేయాలని నిర్ణయించుకున్నాయని అరోపించాడు. "మేము సంప్రతింపులు జరపాలనుకున్నాం. వారు కాల్పులు జరపాలని నిర్ణయించుకున్నారు" అన్నారు.

"నాయకత్వ సమస్యను ప్రధానే నిర్ణయించాలి"

శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 15

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తెలివి లేటలు, నిష్కపటత్వం మనకు స్ఫూర్తి నిస్తాయని కలదని, ఆందుచేత పార్టీ నాయకత్వ సమస్యను ప్రధానికే వదిలిపెట్టడంలోనే కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు శ్రీమతి సి. సరోజినీదేవి పుల్లారెడ్డి తమ పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు

ఇదే విధంగా సభ్యుల్రాత వరకాన్ని వివరించే ఎమర్జెన్సీ కూడా ప్రధాన మంత్రికే వదిలిపెట్టాలని నేడు ఆమె చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

ఎంతో గందరగోళం వ్యక్తం చేయబడుతున్న నాయకత్వ సమస్య, అంత ప్రధానమైనదికాదని ఆమె అన్నారు,

సభ్యుల్రాత వరకాన్ని విజయవంతంగా అమలుజరపడమే తక్షణ ప్రాధాన్యతకల అంశం అని ఆమె అన్నారు.

ఇజ్రాయిల్ మిత్రదేశాలపై వత్తిడికి నూనె ఆయుధం

అరబ్ దేశాలకు ఇరాక్ విజ్ఞప్తి

బీరుట్, అక్టోబరు 14

"ఇజ్రాయిల్ మిత్రదేశాలకు వ్యతిరేకంగా నూనెను ఆయుధంగా ఉపయోగించుకుంటే తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా ఇరాక్ అధ్యక్షుడు అహ్మద్‌హస్సన్ అల్ బేకర్ అరబ్ దేశాలకు విజ్ఞప్తి చేశాడు.

మాదాన్ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా పిలుపు ఇచ్చాడు

ఇంతకుముందుపే నూనెను ఆయుధంగా వుపయోగించి వుండవలసిందనీ, ఇప్పటికే చాలా నిర్లక్ష్యం జరిగి పోయిందని ఆయన అన్నాడు

ప్రస్తుతం యుద్ధరంగంలో పరిస్థితి మెరుగ్గానేవుంది. ఇరాక్, అరబ్ యోధుల శక్తి సామర్థ్యాలమీద మాకు విశ్వాసంవుంది అని ఆయన అన్నాడు

ఇజ్రాయిల్‌కు అమెరికన్ ఆయుధాలు కురుస్తున్నదన్న వార్తలనుగురించి ప్రస్తావించగా న్యాయమైన పోరాటం పట్ల మా స్నేహితులు, మిత్రులు ప్రదర్శిస్తున్న వైఖరిని మేమెప్పటికీ మరచిపోమన్న విషయాన్ని అమెరికా, ఇంకా ఇతర దేశాలు గుర్తించాలని అల్‌బేకర్ హెచ్చరించాడు

లిబియా నిరసన

బీరుట్, అక్టోబరు 14

ఇజ్రాయిల్‌కు కొత్తగా ఆయుధాలు సరఫరా చేస్తున్న అమెరికాపట్ల నేడు లిబియా తీవ్ర నిరసన తెలిపింది ట్రిపోలీలోని అమెరికా దౌత్య వ్యవహారాలను పరిపాలించే లిబియా విదేశాంగమంత్రి తమ నిరసన వ్యక్తంచేశారు

ఇండోనేషియా ప్రకటన

జకార్తా, అక్టోబరు 14

1967 బి రా స భద్రతా సంఘ తీర్మానం ప్రాతిపదికపై పశ్చిమసినాయ్ సమస్యకు పరిష్కారం కనుగొనాలన్న ఇండోనేషియా విదేశాంగమంత్రి అదమ్ మాలిక్ నేడిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నాడు

ఇజ్రాయిల్ ఆ తీర్మానాన్ని తిరస్కరించడం కొనసాగిస్తే అరబ్ దేశాలన్నీ ప్రపంచ దేశాల సానుభూతి మరింత మొగ్గుతుందని ఆయన అన్నారు

అల్ బేకర్‌తో అమోన్ చర్చలు

ఉగాండా అధ్యక్షుడు ఇది అమీన్ నేడు బీరుట్‌లో ఇరాక్ అధ్యక్షులు అల్‌బేకర్‌తో 7o నిముషాలు దేపు చర్చించాడు పశ్చిమాసియా యుద్ధంపై వారు చర్చలు జరిపారు.

యూరప్ దేశాల ఆందోళన

లండన్, అక్టోబరు 14

పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లోనే ముగిసే సూచనలు కానరాకపోవడంతో నూనె సరఫరాల విషయమై యూరప్ దేశాలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు

పశ్చిమాసియా, ఉత్తరాఫ్రికా దేశాలు నూనెను ఆయుధంగా వుపయోగిస్తామనేమో నని యూరోప్ దేశాలు హడలిపోతున్నాయి,

జోర్డాన్‌తో అల్జీరియా దౌత్యసంబంధాలపునరుద్ధరణ

అల్జీర్స్, అక్టోబరు 14

సిరియాకు తోడుగా జోర్డాన్ సైన్యాలు పంపిన పరిణామంగా జోర్డాన్‌తో అల్జీరియా దౌత్యసంబంధాలు పునరుద్ధరించుకుంది

1970 సెప్టెంబరులో పాలస్తీనావిమోచకులపై జోర్డాన్ సైన్యం దాడిచేసి హత్యచేసిన సందర్భంగా ఆ దేశంతో అల్జీరియా దౌత్య సంబంధాలు తెంచుకుంది.

జోర్డాన్‌తో తిరిగి దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకునేందుకు టునీషియాకూడా నిర్ణయించింది

నేడు టునిస్‌లో సైనికాధికార ప్రకటన వెలువడింది

ఒకేరోజు 44 విమానాలు కూల్చివేత

ఈజిప్టు దళాలచే

కైరో, అక్టోబరు 14

ఈ రోజు ఈజిప్టు దళాలు మొత్తం 44 ఇజ్రాయిల్ విమానాలను నేలకూలగొట్టాయి

అందులో 15 విమానాలను ఉత్తర సైనాయి రెట్లా ప్రాంతంలో నేల కూల్చారని కైరో రేడియో వెల్లడించింది

నైలురెట్లా ప్రాంతంలో నేడు జరిగిన విమాన పోరాటంలో నాలుగు ఈజిప్టు విమానాలు బాగా దెబ్బతిన్నాయని కైరో రేడియో తెలిపింది

మోషే దయాన్ ప్రకటన

టెల్‌అవీవ్, అక్టోబరు 14

తమ సైన్యాలు యిప్పటికే సిరియా దళాలను ఓడించాయని, ఇక ఈజిప్టు మీదికి దాడిని కేంద్రీకృతం చేస్తామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి మోషే దయాన్ నేడు చెప్పుకున్నాడు

ఈజిప్టు దళాలను కూడా ఓడించగలమన్న విశ్వాసం తమకున్నదని ఆయనచెప్పుకున్నాడు.

ఇదీ భారతం

ప్రయాణీకులారా, డ్రైవరూ వీకు బండిని తిన్నగా నడపడం చేతనవునా?

డ్రైవరు మన రోడ్లలావున్నాయి తల్లీ.

ఉస్మానియా యూనివర్శిటీ తరగతుల పునఃప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 15

ఉస్మానియా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు గత కొద్దిరోజుల క్రితం తరువాత నేడిక్కడ ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి

రాష్ట్రీయ రక్షణ వ్యవస్థ పరిష్కారంగా నూనివలబడిన పట్నాత్ర వరకం ప్రకటించిన వెంటనే విశ్వవిద్యాలయ అధికారులు ఎటువంటి అలజడులు జరుగకుండా ముందు జాగ్రత్తగా కళాశాలన్నింటికీ సెలవులు ప్రకటించారు.

రాష్ట్రంలో యివ్వటివరకూ జరిగిన పరిణామాలో ప్రముఖ పాత్ర వహించిన విద్యార్థులపైన పట్నాత్రికరకం ప్రకటించిన వెంటనే అనేక మంది దృష్టి మళ్ళింది. కాని ఊహించని విద్యార్థులకు సెలవులు ప్రకటించి నప్పటికీ నగరంలోని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు అనేకమంది పట్నాత్ర వరకానికి అనుకూలంగా పదున్నులను, ప్రకటనలను చేయడం జరిగింది.

ఉద్యమాలను మొదట ప్రారంభించే విశ్వవిద్యాలయ అవరణలోని కళాశాల విద్యార్థి నాయకులు ఈరోజు కళాశాలను ప్రారంభించినప్పటికీ యేవిధమైన ప్రదర్శనాన్ని కొనసాగించకుండా హాయిగా విశ్రాంతి హాల్లో కూర్చున్నారు.

సాధారణ విద్యార్థులందరూ, తమ తమ సౌకర్యాలకు సంబంధించిన ప్రవేశాలను పంపించినవి, తిరుగులే కొనసాగిస్తున్నారు రక్షణ వుద్యమాల గురించి ప్రస్తావనలేదు

చివరకు చెన్నారెడ్డి అనుకూల విద్యార్థి విభాగం (అంధ్ర నగరాల విద్యార్థి కార్యాచరణ కమిటీ) సభ్యులు కూడ అందోళన ప్రస్తావే మొత్తదంలేదు. దారిలోని మరి కొంతమంది విద్యార్థి నాయకులు పట్నాత్ర వరకాన్ని హర్షిస్తున్నారు కూడ

ఇటీవల కొంతమంది ఈ సంస్థకుచెందిన విద్యార్థినాయకులు పట్నాత్ర వరకాన్ని విమర్శిస్తూ, వుద్యమానికి విఘాతమిస్తూ ప్రకటనలు చేసినవారే. శుక్రవారం కళాశాల అవరణలో వుద్యమాల ప్రస్తావే వద్దని చెబుతున్నారు

విశాఖ కలెక్టర్‌గా శ్రీ జయభారతరెడ్డి

గుంటూరుజిల్లాకు కొత్త కలెక్టరు

హైదరాబాదు, అక్టోబరు 15

గుంటూరుజిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటు అయిన శ్రీ జయభారతరెడ్డిని విశాఖపట్నం జిల్లాకలెక్టరుగా నియమించారు.

విశాఖపట్నం జిల్లాకలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటు శ్రీ యస్ యన్ అతంతను ప్రభుత్వ ఆహార, వ్యవసాయాల సంయుక్త కార్యదర్శిగా నియమించబడ్డాడు

ప్రభుత్వ సాధారణపాలనాశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. నారాయణరావు గుంటూరు జిల్లా కలెక్టరుగా నియమించబడ్డారు.

బాంకాక్ వీధి పోరాటాల్లో 400 మంది మృతి

విద్యార్థుల పోరాటంలో నావికుల చేరిక

బాంకాక్, అక్టోబరు 16

ప్రధాన మంత్రి కిట్టికచోరన్ మంత్రివర్గం రాజీనామా చేసినప్పటికి వెంటనే ప్రజాస్వామ్య పరిపాలనను ఏర్పాటు చేయాలని కోరుతూ తిరిగి నేడు కూడ బాంకాక్‌లో విద్యార్థి ప్రదర్శనలు జరిగాయి

ప్రదర్శనలను నిరోధించేందుకు సైన్యం తిరిగి యీ రోజు యూనివర్శిటీ ప్రాంతంలో కాల్పులు జరిపింది

నిన్న సైన్యంతో విద్యార్థులు జరిపిన వీధి పోరాటాలలో 400 మందికి పైగా చనిపోయినట్లు విద్యార్థి నాయకులు తెలిపారు.

ఒక్క థి ల్లా లో నే ప్రదర్శనలపై టాంకులతో వచ్చిన సైన్యం కాల్పులు జరపగా 80 మంది చనిపోయారు. వేలాదిమంది కాల్పులలో గాయపడ్డారు

సైనిక నాయకులకు అధికారం ఉండదని స్పష్టమయ్యేంత వరకు నగరంలోనే ప్రదర్శనలు జరుపుతామని విద్యార్థి నాయకులు ప్రకటించారు.

ఫీల్డుమార్షల్ కిట్టికచోరన్ స్థానంలో ప్రధానమంత్రిగా నన్యను నియమించడం వల్ల మార్షలాలేదని సైన్యాధిపతిగా కిట్టికచోరన్‌యే కొనసాగుతారని, అయితే 1971 లో తిరుగుబాటు రాజ్యాంగాన్ని రద్దు చేశారని విద్యార్థి నాయకులు అన్నారు.

దేశంలోని ప్రభుత్వ కార్యాలయాలను 3 రోజులపాటు మూసివేస్తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రకటనను థాయ్ రేడియో ప్రసారంచేసింది

ప్రధాన మంత్రి కిట్టికచోరన్, హాజీ ఉపప్రధాని ప్రెస్సన్‌తో సుదీర్ఘంగా సైనికాధికారా లన్నింటిని తొలగించాలని కోరుతూ విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు

ప్రశాంతమైన ప్రదర్శన జరిగిన ప్రజాస్వామ్య స్ఫూర్తంవల్లనే పత్రికా విలేకరులు రావటాన్ని ప్రదర్శనలు విరోధించారు

దారావు వెయ్యిమంది నావికులు పెద్దనౌకా స్థావరంనుండి రావటాన్ని ఎ ఎ విలేకరి చూశారు

నిన్న ప్రదర్శనలు ప్రభుత్వ భవనాన్ని స్వాధీనం చేసుకోవటంలో కొంత మంది నావికులు కూడ పాల్గొన్నారు.

నౌకా దళం ప్రజల పైపు చేరిందనే వుహాగానాలు రాజధానిలో వినవస్తున్నాయి

అన్నత్రి అధికారులు బాంకాక్‌లో పెద్ద దయిన థులాంగ్ కార్న్ అన్నత్రి రణ వుపు మూసివేశారు నిన్న కొంత మంది సైనిక దుస్తులతో అన్నత్రిలో ప్రవేశించి రక్తం పీల్చాలను దక్షిణను తీసుకునిపోయారు అధికారులు నౌకాశ్రయం సహాయాన్ని కోరారని డాక్టర్లు తెలిపారు

నూతన ప్రధానిగా యూనివర్శిటీ రెక్టార్!

బాంకాక్, అక్టోబరు 14

థాయిలాండ్ నూతన ప్రధానిగా యూనివర్శిటీ రెక్టార్ సన్నారాన్ సాన్‌సు రాజా నేడు నియమించారు.

రెక్టార్‌కు ఎలాంటి రాజకీయ అనుభవమూ లేదు.

అనుసెంబ్లీలోగా పార్వత్రిక ఎన్నికలు నూతన రాజ్యాంగం ప్రవేశపెట్టగలమని ఆయన నేటి రాత్రి టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రజలకు హామీ ఇచ్చాడు

నూతన రాజ్యాంగం అమలుచేయాలనేది విద్యార్థుల ఆందోళనలోని ప్రధానాంశాలలో ఒకటి

మాజీప్రధానితోసహా ముగ్గురు సైనిక నాయకుల పరారి

విద్యార్థుల ఆందోళన దృష్ట్యా, మాజీ ప్రధాని ఫీల్డుమార్షల్ కిట్టికాచోర్న్‌తో సహా ముగ్గురు సైనిక నాయకులు దేశాన్ని వదలి వెళ్ళినట్లు థాయిలాండ్ రేడియో నేడు ప్రకటించింది

బంగ్లాదేశ్‌లో ప్రజా సంఘటన

ఢాకా, అక్టోబర్ 14

బంగ్లాదేశ్ ప్రజాపీఠం విరోధంగా దేవి చూస్తున్న మూడు పార్టీల ప్రజాసంఘటన నేడిక్కడ అవిర్భవించింది

5 అంశాల కార్యక్రమం ప్రాతిపదికపై ఏర్పడిన ఈ సంఘటనలో అవామీలీగ్, నేషనల్ అవామీ పార్టీ (ముజఫర్) బంగ్లాదేశ్ కమ్యూనిస్టుపార్టీ భాగస్వాములు

శత్రుదేశాల ఏజంట్లుగా దేశంలో పని చేస్తున్న వారిని నిర్మూలించేందుకు ఏర్పడిన ఈ సంఘటనలో 19 మంది సభ్యులుంటారు.

11మంది అవామీలీగ్ సభ్యులు ఐదుగురు నేషనల్ అవామీపార్టీ సభ్యులు ముగ్గురు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు గల సంఘం ఈ సంఘటన విధానాలను పర్యవేక్షిస్తుంది

అవామీలీగ్ ప్రధానకార్యదర్శి షిల్లూర్ రహ్మాన్ నేడీసంఘటన ఏర్పాటు గురించి పత్రికలవారికి తెలిపారు 5 అంశాల కార్యక్రమాన్ని ఈ సంఘటన రూపొందించిందన్నాడు ప్రధాని షేక్ ముజిబుర్‌రహ్మాన్ కూడా ఆ కార్యక్రమాన్ని ఆమోదించారు.

దేశస్వాతంత్ర్యాన్ని ప్రగతిని భగ్నం చేసి, భారత్ సోవియట్ వంటి స్నేహ దేశాలపై విద్వేషాన్ని సృష్టించే వ్యక్తులూ, రాజకీయ పార్టీలను ప్రతిఘటించే దాన్యత ఈ సంఘటనలోని మూడు పార్టీలకూ ఉందన్నాడు.

దొంగలు, దోపిడీదార్లు రహస్య హంతకులను దేశంనుండి పరిపాలనేసి శాంతి భద్రతలను పెంచగువరకదానికి ప్రజాసంఘటన కృషి చేస్తుందని షిల్లూర్ రహ్మాన్ చెప్పారు

అన్నివర్గాల ప్రజల సమన్వయ కృషి

శ్రీమతి గాంధి విజ్ఞప్తి

కాంతర్వీ (వ బెంగాల్) అక్టోబరు 15

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని వర్గాల ప్రజలు సమన్వయ కృషిచేయాలని ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ అన్నారు

దేశ సమస్యలకు పరిష్కారం మెజారిటీ ప్రజలు, ప్రత్యేకంగా సాంకేతికనైపుణ్యం ఇంజనీర్లు, ఆర్థిక నిపుణులు నిర్మాణయుతంగా చేసే కృషిపై ఆధారపడి వుందని ఆమె అన్నారు.

ఇక్కడ దు 80 కోట్లవ్యయంతో నిర్మించిన 120 మెగావాట్లను ఉత్పత్తి చేసేదుర్గాపూర్ కేంద్రాన్ని శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు

దేశ అవసరాలను అధిగమించేందుకు వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులసామ్యమైన మేరకు పెంచవలసిందిగా శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు

ఈ లక్ష్యాలను సాధించేందుకు అన్ని వర్గాలమధ్య పూర్తి సమన్వయం వుండాలని ఆమె అన్నారు

దుర్గాపూర్ కేంద్రం సమీపంలో ఒక ఆస్పత్రి కూడా శ్రీమతి గాంధీ ప్రారంభోత్సవం చేశారు.

ప్రపంచ ట్రేడ్ యూనియన్ల మహాసభ ప్రారంభం

ప్రాగ్ (చెకోస్లోవేకియా) అక్టోబరు 15

ప్రపంచ ట్రేడ్‌యూనియన్ల మహాసభ నేడిక్కడ ప్రారంభమైంది.

వివిధ దేశాలలోని 300 ట్రేడ్‌యూనియన్లకు చెందిన ప్రతినిధులు అతిథులు ఈ మహాసభకు హాజరైనట్లు సెటికా వార్తా సంస్థ తెలిపింది.

బి రామ, యుఎస్సార్, ప్రపంచశాంతి సమితికు చెందిన ప్రతినిధులు కూడా మహాసభకు హాజరయ్యారు

షెడ్యూలుకులాలు జాతులవారికి గృహనిర్మాణం

శ్రీ చంద్రయ్య వివరణ

కర్నూలు, అక్టోబరు 15

షెడ్యూలుకులాలు, జాతులకు చెందిన వారికి నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్న 66546 ఇళ్ళకుగాను ఈ సంవత్సరం సెప్టెంబరువరకి 43,128 ఇళ్ళ నిర్మాణం పూర్తిచేయటం జరిగిందని షెడ్యూలుకులాలు, జాతుల సహకార గృహనిర్మాణ సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ కె చంద్రయ్య నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

బేళ్ళుగా 40 వేల హెక్టార్ల మాగాణి

కుట్టనాడ్ భూస్వాముల నిర్ణయం

కొట్టాయం, అక్టోబరు 14

కేరళ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 40 వేల హెక్టార్ల వరి పొలాలను బీళ్ళుగా వుంచాలని కుట్టనాడ్‌కు చెందిన భూస్వాములు నిర్ణయించారు

ఇక్కడికి సమీపానగల చెంగన్నచెరువద్ద జరిగిన సదస్సు కుట్టనాడ్ రక్షక సంఘం కార్యవర్గం సైమేరకు తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించింది.

ఈ విషయానికి సంబంధించి అందోళన ప్రారంభించాలని కూడా సదస్సు నిర్ణయించింది

కేరళ కాంగ్రెస్ నాయకులు, కాసన సభ్యులు శ్రీ ఇ జాన్‌జాకబ్ సదస్సుకు అధ్యక్షత వహించారు.

కేవల్ సింగ్ కొలంబో రాక

కొలంబో, అక్టోబరు 2o

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ శ్రీలంక విదేశాంగ శాఖ కార్యదర్శితో రెండు దేశాలకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు నేడిక్కడకు వచ్చారు

హిందూ మహాసముద్రాన్ని శాంతిమండలంగా చేయడం ప్రాంతీయ ఆర్థిక సహకారం మొదలయిన అంశాలపై ప్రత్యేకంగా చర్చలు జరుగుతాయి.

విశాలాంధ్ర

1973 అక్టోబరు 16 మంగళవారం

భారత-నేపాల్ సంబంధాలు

నేపాల్ రాజు బీరేంద్ర ప్రస్తుతం భారత దేశంలో జరుపుతున్న అధికార పర్యటన ఉభయ దేశాలమధ్య దశాబ్దాలుగా పెంపొందుతూ బలోపేతం అవుతున్న స్నేహ సంబంధాలకు తార్కాణం. 17 మాసాల క్రితం బీరేంద్ర రాజ్యాధికారాన్ని స్వీకరించారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్‌లో పర్యటించారు. రాజ్యాధికారానికి వచ్చిన అనంతరం ప్రథమంగా బీరేంద్ర జరిపే భారత పర్యటనకు విశేష ప్రాధాన్యతవుంది

భారత-నేపాల్ దేశాలకు అనేక విషయాల్లో పారూప్యత వుంది. చారిత్రకంగా, సాంస్కృతికంగా ఏర్పడ్డ సన్నిహిత సంబంధాలు దినదినాభివృద్ధి పొందుతున్నాయి రెండు దేశాలు ఆర్థిక రంగంలో యిచ్చి పుచ్చుకొనే విధంగా పరస్పర సహకారం చేసుకుంటున్నాయి, అలీన విదేశాంగ విధానాన్ని అనుసరిస్తూ ప్రపంచ రాజకీయ రంగంలో గణనీయమైన కృషి చేస్తున్నాయి బాగోలికంగా చిన్నదైనా నేపాల్ ప్రపంచ శాంతి స్థాపనయత్నంలో చురుకుగా పాల్గొంటున్నది

బంగ్లాదేశ్ విముక్తి ఉద్యమం సందర్భంగా ఐ.రా.స. లో జరిగిన చర్చల్లో నేపాల్ నిర్వహించినపాత్ర గణనీయమైనది అలాగే బంగ్లాదేశ్ స్వతంత్ర రిపబ్లిక్‌ను తొలి దినాల్లోనే గుర్తించిన దేశాల్లో నేపాల్ ఒకటి

భారత ఉపఖండంలో ఉద్రిక్త కక్షలు సడలి సుస్థిర శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్న దేశం మన ఉపఖండంలో సేనాధిక్య ప్రపంచ వ్యాపితంగా వస్తున్న సహకార్యాలు, శాంతి స్థాపనావశ్యకతలపట్ల హర్షం ప్రకటిస్తున్న దేశం.

భారత్-నేపాల్ దేశాలు ఆర్థిక సంబంధాలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి విశేషావకాశాలున్నాయి 1952 లో అప్పటి ప్రధాని యం డి కోయిరాలా భారతదేశంలో పర్యటించిన నాటినుండి భారతదేశం నేపాల్‌కు పెద్ద ఎత్తున సహాయాన్ని అందచేస్తున్నది 1954 లో కాఠ్మండూలో భారత సహాయ సంస్థను ఏర్పాటు చేశారు అభివృద్ధి పథకాల రూపకల్పన, వాటి అమలుకు సంబంధించిన కార్యకలాపాలనునిర్వహించే యీ సంస్థకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచన మేరకు భారతసహకార సంస్థగా పూర్వారు భారతదేశం రోడ్లు నిర్మాణం, రవాణా సౌకర్యాలు ఏర్పాటు నుండి వైద్య, విద్యా రంగాలు, నిర్మాణరంగం, పరిశ్రమల వరకు ఇతోధిక సహాయం చేస్తున్నది నేపాల్‌కు ఇతర దేశాలు యిచ్చే ఆర్థిక సహాయంలో 50 శాతం భారతదేశం సమకూర్చి పెడుతున్నది. గండక్, కోసీ ప్రాజెక్టులు ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన చిహ్నాలుగా వుండగలవు అలాగే పశ్చిమ నేపాల్లో నిర్మించే కర్నాలి, కౌరవ పథకాలు పూర్తి అయితే ఉభయదేశాలకు విద్యుత్ రంగంలో ఎంతో లాభదాయకంగా వుంటుంది

ఢిల్లీలో బీరేంద్ర, ప్రధాని ప్రభృతులతో జరిపిన చర్చలు సద్భావపూర్వకం అయినవాయి.

భారత్-నేపాల్ దేశాల సంబంధాలు మరింతగా ఫలప్రదమై శాంతియుత సహజీవనం, సమానత, పరస్పర అవగాహన ప్రాతిపదికపై పురోగమించగలవు

కేంద్ర ప్రభుత్వంచే రు. 3 కోటుల మంజూరు

తిరువనంతపురం, అక్టోబరు 15

రాష్ట్రాభివృద్ధికై కేరళ ప్రభుత్వం కేంద్రానికి అడిగిన రు 10 కోట్లకు గా 3 కోట్లు ఈ నెలలో కేంద్రం మంజూరుచేసింది ఈ విషయాన్ని వేరు కార్యక్రమాలలో ఆర్థిక మంత్రి శ్రీ అడపూరి శివయ్యపేర్కొన్నారు.

అదే వద్దు క్రింద క్రితం నెలలో కేంద్రం రు. 5 కోట్లు కేరళకు ఇచ్చింది

ప్రస్తుతంఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలనిధిని కట్టుకొనడానికి కేంద్రం మరింత సహాయం చేయవలసివుందనిఆయన అన్నారు

ప్రణాళికేతర వ్యయంలో లోటును భర్తీ చేయడానికి కేంద్రం రు 7.48 కోట్లు ఇవ్వవలసి వాగ్దానం చేసిందని అందుకు ఇప్పటికి రు 1.99 కోట్లు కేరళ ప్రభుత్వం తీసుకొన్నదని శివయ్య తెలిపారు

ఈ మొత్తాన్ని బాకీలన్నిటికి తిరిగి చెల్లించడం జరుగుతుందని తెలిపారు

వివిధ రకాల పన్నుల రూపాయలు రు 28 కోట్ల వరకు అంటే వసూలు చేయాల్సి వుండగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం మొత్తం వసూలుచేసే అవకాశంలేదని తెలిపారు.

చైనా- అమెరికాల చర్చలలో పురోగతికి తైవాన్ అడ్డంకి

హాంకాంగ్, అక్టోబరు 15

తైవాన్‌తో దౌత్యసంబంధాలను అమెరికా రద్దుచేసుకోవడంకాదు చైనా - అమెరికా మధ్యలో చర్చలకు పురోగతి చైనా ఇస్తే ప్రధాన బంగ్లాదేశ్ అన్నారు

బంగ్ నిన్న అపాన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన అభిప్రాయం తెలిపారు

80 వేల మంది రైతులకు రుణాలు

ఆంధ్ర బ్యాంకు యిచ్చినట్లు శ్రీ కె. వై. నారాయణ వెల్లడి

విశాఖపట్నం, అక్టోబరు 15

జాతీయ రంగానికి జరుపబడ్డ వాణిజ్య బ్యాంకుల అనుగుణంగా ఆంధ్రా బ్యాంకు రుణాలు 80 వేల మంది వ్యవసాయదారులకు, 1400 మంది చిన్న పరిశ్రమలకు రుణసహాయం అందచేసినట్లు బ్యాంకు చైర్మన్ శ్రీ కె వి నారాయణ పేర్కొన్నారు

ఇక్కడ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ, ఆంధ్రా బ్యాంకు యిచ్చిన రుణ సహాయంలో 98 శాతం రైతులకు చిన్న పరిశ్రమలకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

తమ బ్యాంకు సిబ్బందిలో అధికారులు చేయాలని పెద్ద బాధ్యతనుంచి, ఆ తర్వాతే యీ ప్రాంతపు కార్యాలయం ప్రారంభించ జరుగుతుందని అన్నారు

అర్థికాభివృద్ధికి బ్యాంకులు ఏకైకమార్గా వ్యవసాయరంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కార్యాలయాన్ని ప్రారంభిస్తూ ఆర్థిక వ్యవహారాల్లో డిప్టీ సెక్రటరీ శ్రీ యల్. జి. జి. వి. సుబ్బయ్య పిల్లాపీ చేశారు తమ విద్యాకార్యక్రమాన్ని ముందుకు కొనసాగించేటట్లు విద్యార్థులకు, విద్యార్థులకు బ్యాంకులు సహాయం చేయాలని అయన పిలుపునిచ్చారు

విశాఖపట్నం పోర్టు ట్రస్టు చైర్మన్ శ్రీ వి కె రావు అధ్యక్షత వహిస్తూ రైతాంగానికి బ్యాంకులు యిస్తున్నందుకు ఆంధ్రా బ్యాంకు కొత్త ప్రారంభించిన ప్రారంభించారు

ఇజ్రాయిల్ పై పోరాటంలో అరబ్ దళాల ఆధిక్యత

పశ్చిమ దేశాల సైనిక వ్యాఖ్యాతల ప్రశంస

లండన్, అక్టోబరు 15

అరబ్ - ఇజ్రాయిల్ సంఘర్షణలో మొదటి నాలుగు రోజుల్లో అరబ్ దళాలు ఆధిక్యతను సాధించాయని పశ్చిమ దేశాల సైనిక వ్యాఖ్యాతలు ప్రకటించారని లండన్‌నుండి వైర్సు అనే ఇండియా విశేషం తెలియచేస్తున్నారు

అరబ్ సైనికులు 1967 లో కన్నా బాగా పోరాడారని, మంచి ఆయుధాలు కలిగి వున్నారని, చాలా బాగా పోరాడుతున్నారని సైనిక వ్యాఖ్యాతలు పేర్కొన్నారు

సోవియట్ యూనియన్ గత ఇరు సంవత్సరాలుగా అందచేసిన సహాయం అరబ్ దళాలకు అనుకూలమయిన ప్రధానాంశంగా వున్నది

1967 లో ఇజ్రాయిల్ కలిగివున్న విమాన ఆధిపత్యాన్ని నిరోధించేందుకు భూమిపై నుండి ఉపయోగించే సోవియట్ మిసైలు ప్రత్యేకంగా ఉపయోగ పడుతున్నాయి. 1967 లో అరబ్‌లు ఓడిపోడానికి విమాన ఆధిపత్యం విస్తృతమైన అంశంగా ఎనిపించింది

సామ్-6 మిసైలు అనేక ఇజ్రాయిల్ విమానాలను కూల్చివేశాయి, ఎత్తయిన ప్రాంతాలనుండి ఉపయోగించే సామ్ 2 సామ్-3 మిసైలు మాత్రంగా కాకుండా సామ్ 6 మిసైలును ఎక్కడ నుండైనా ఉపయోగించవచ్చును. శత్రువు ఉపయోగించే ఎంక్రాస్ పరికరాలు ఎదుర్కొనడానికి సామ్ - 6 సర్దుబాటుచేసి వుంటుంది,

అంతేకాక సోవియట్ యూనియన్ అందచేసిన టి-62 టాంకు ఇజ్రాయిల్ ఉపయోగిస్తున్న కొన్ని రకాల టాంకులకన్నా మేలయినది

శత్రువు గుండెల్లో రైళ్ళు పరిగెట్టించే ఈజిప్టు సైన్యాల చేతిలో గత మార్చి అయుధం "స్కడ్" బాంబు విస్ఫోటనం దాదాపు, దీనిని సైనికుడు మోయడమే పెద్దదనై దీని పేల్చు పద్ధతుల ఉపయోగించే విధానం తెలియదు

సోవియట్ యూనియన్ గత ఇరు సంవత్సరాలుగా అందచేసిన సహాయం అరబ్ దళాలకు అనుకూలమయిన ప్రధానాంశంగా వున్నది

1987 లో ఇజ్రాయిల్ కలిగివున్న విమాన ఆధిపత్యాన్ని నిరోధించేందుకు భూమిపై నుండి ఉపయోగించే సోవియట్ మిసైలు ప్రత్యేకంగా ఉపయోగ పడుతున్నాయి. 1967 లో అరబ్‌లు ఓడిపోడానికి విమాన ఆధిపత్యం విస్తృతమైన అంశం

సామ్-6 మిసైలు అనేక ఇజ్రాయిల్ విమానాలను కూల్చివేశాయి, ఎత్తయిన ప్రాంతాలనుండి ఉపయోగించే సామ్ 2 సామ్-3 మిసైలు మాత్రంగా కాకుండా సామ్ 6 మిసైలును ఎక్కడ నుండైనా ఉపయోగించవచ్చును. శత్రువు ఉపయోగించే ఎంక్రాస్ పరికరాలు ఎదుర్కొనడానికి సామ్ - 6 సర్దుబాటుచేసి వుంటుంది,

అంతేకాక సోవియట్ యూనియన్ అందచేసిన టి-62 టాంకు ఇజ్రాయిల్ ఉపయోగిస్తున్న కొన్ని రకాల టాంకులకన్నా మేలయినది

శత్రువు గుండెల్లో రైళ్ళు పరిగెట్టించే ఈజిప్టు సైన్యాల చేతిలో గత మార్చి అయుధం "స్కడ్" బాంబు విస్ఫోటనం దాదాపు, దీనిని సైనికుడు మోయడమే పెద్దదనై దీని పేల్చు పద్ధతుల ఉపయోగించే విధానం తెలియదు

సోవియట్ యూనియన్ గత ఇరు సంవత్సరాలుగా అందచేసిన సహాయం అరబ్ దళాలకు అనుకూలమయిన ప్రధానాంశంగా వున్నది

అమెరికా యోచన

వాషింగ్టన్, అక్టోబరు 15

పశ్చిమదేశాలతో "ఇంధన సంక్షోభం" అరబ్ సూయజ్ తూర్పు తీరం నుండి ఇజ్రాయిల్ ఆక్రమించిన ప్రదేశాలనుండి ఇజ్రాయిల్ సైన్యాలు వెనక్కి తరలించేటట్లు ఏ విధంగా ప్రయత్నించాలి అనే విషయం గురించి అమెరికా ఆలోచిస్తోంది

ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రదేశాలు అన్నవాటిని తిరిగి అప్పగించడానికి ఇజ్రాయిల్ సైన్యాలు ఎక్కడ వున్నాయి అనే విషయం పై ఆధారపడి వుంటుంది

ఈజిప్టులో అరబ్ సైన్యం అన్నవుదుట ఆధిపత్యం సాధించి తమ ఆధీనంలో వున్న ప్రదేశాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే ఇజ్రాయిల్ ప్రతిదాడి చేస్తుంది

ఈజిప్టు సైన్యం

గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వేలో చేర్చాలి

రాయలసీమ జిల్లాల కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

అనంతపురం, అక్టోబరు 16

గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణమధ్య రైల్వే మండలంలో చేర్చాలని అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల కమ్యూనిస్టు కమిటీల కార్యదర్శులు శ్రీ యం. తులసీదాస్, కె. పెంకటరామిరెడ్డి, పి. స్వామిరెడ్డి, కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైల్వేశాఖల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు గుంతకల్లు రైల్వే డివిజన్ సహజంగానే దక్షిణ మధ్యరైల్వేజోనులోనే వుండవలసింది. కాని అది జరగలేదు. దక్షిణ రైల్వే జోనే గుంతకల్లు డివిజన్ వుంచినందున, కాయలసీమకు ఉద్యోగాలలో పక్షపాతము, అభివృద్ధి కార్యక్రమములు జరగకపోవడం, కడుపు విభాగజరిగింద పెట్టవలసిన నమలను పెట్టకపోవడం, వ్యాపారపరిశ్రమలు కూడ తగ్గింది విధంగా నష్టము జరుగుతున్నది.

గుంతకల్లు-విజయవాడ మధ్య రైలు వేయడంలో, గుంతకల్లు-కొత్తగూడెం బ్రాంచ్‌గేజ్ వేయడంలో, నిర్బంధ నియామకం గురించి, ఈ ప్రాంతము వారికి కాకుండా, విజయవాడ, కొత్తగూడెం వారికి కెళ్ళి నియమించడం, దానివల్ల నిత్యము కడపులో జరగవలసి ఈ రాయలసీమకు ఆ కొత్త ప్రయోజనము కూడ లేకుండా పోయింది. ఇందులో సంబంధించిన ముఖ్యమైన చీఫ్ ఇంజినీయరు ఆఫీసు, ఇంజనీయరింగు ఇన్ చీఫ్ ఆఫీసు గుంతకల్లులోనే పెట్టి ఈ పనులన్నీ చేయిస్తామని చేసిన వాగ్దానము అమలు జరగలేదు, ఆ రెండు ఆఫీసులు ఒకటి మద్రాసులోనూ, ఇంకొకటి బెంగుళూరులోనే వుండి పోయినాయి.

రాయలసీమకు అవసరమైన పరిశ్రమలు అంతా విజయవాడ, గుడివాడ, కాకినాడ, గూడెం మండి పెద్దవ్యాగ్నత్తుల లోకోషెడ్డు ఆ పెద్ద వ్యాగన్లు నేరుగా గుంతకల్లు రాలేక గూడూరు, నెల్లూరు, రేణిగుంట వ్యాగనాలకు వుంటే కార్ఖానాలలో ఆ వ్యాగన్లు అక్కడే చిన్న చేయడం కాగా గత కనీసం ఇరుగుతున్నది. కనీసం అలాగైనా కాకపోగా, అక్కడ ఉన్నవి కూడ ఇక్కడ ప్రకటనలో ఇక్కడ ఇక్కడ ఇక్కడ

నిత్య సుమంగళి నీవమ్మా —
నీ పసుపు కుంకుమ చెదరని దమ్మా

సమత చిత్ర వారి
ఇదీలోకం



లక్ష్మి పిక్చర్స్ రిలీజ్

చిత్రకల్పన వారి
అందాల రాముడు
ఫిలాసఫీ

బిడ్డేను చదివి దిన్న బంతోతు పనికెదితే
ఎడ్డెవ్వరు అబటముందు బిడ్డము నువ్వు చెయ్యు
తేవు వాళ్లతోయుద్ధము ఈ సంఘంలో బతకడము
దండగ-మంచికాలమొకటి వస్తుంది బిడుగ
అందాక ఎదగ దొరికెందుకు దాకాలొందర!
ఎదరబతుకుంతో
చిందర వందర!

వస్తా.. ఎత్తుస్తా
బుళ్లే పుడొస్తా?
రేపు సందేలకొస్తా!
సరసమైన పాటలతో
ప్రేక్షక ప్రశంసలందుకుంటూన్న
బిత్రం!
తప్పక చూడండి!
రవికళామందిర్
మాయదారి
ముగ్గురు

నేడే చూడండి!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
పల్లెటూరి బావ
నిర్మాత: వల్లభుబ్బారావు
దర్శకత్వం: కె. విశ్వనాథ్
సంగీతం: టి. చలపతిరావు



తంతి-తపాలా శాఖ
(ఆంధ్ర సర్కిల్, హైదరాబాదు)

3 మోటార్ వెహికల్ మెకానిక్స్ (స్కిల్డు) కావలెను.

విశాఖపట్నం, హైదరాబాదు, విజయవాడలకు కావలెను కాని ఎక్కడికైనా మార్చవచ్చును జీతం రు. 110-3-131-4-143-ఇబి-4-150 మరియు మామూలు అలవెన్సులు వయస్సు 17-7-73 నాటికి 18-30 సంవత్సరాలమధ్య

అర్హతలు మిడిల్ స్కూల్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలి

తప్పక కావలసినవి. 1 టెస్ట్ చేయుటకు సర్వీసులో వున్నటువంటి ఏ వెహికల్‌నైనా నడుపగలిగి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి 2 (ఎ) మైక్రోమీటర్ వెర్నియర్, డయల్ గేజ్ మరియు ఐ ఇంజన్స్‌లో సాధారణంగా అనుమతించే క్లియరెన్సెస్ పనిలో అనుభవం (బి) కొత్త పిస్టన్స్ రింగ్‌లు, కనెక్టింగ్ రాడ్‌లు, పెద్ద వివరణకలిగిన బేరింగ్‌లు ఫిట్ చేయగల్గి వుండాలి (సి) డిఫ్రెంషియల్, ఓవరాయిల్, క్లచ్‌లు మరమ్మత్తు (డి) వెహికల్స్‌లో ఉపయోగించే కార్బురేటర్స్‌లో దేనితోనైనా ఓవరాయిల్ చేయుట. 2 మామూలు రన్నింగ్ పార్టులను వెంటనే అచ్చితంగా కనుక్కొనిదాగుచేయుట (ఎస్) లభించిన టూల్స్‌తో కామన్ వెహికల్స్‌యొక్క ప్రధానమైన భాగాలైనా రేడియేటర్ మరమ్మత్తులగాని స్ప్రింగింగ్ అటెండ్లీస్‌యొక్క ఎద్దతిలో అనుభవం కలిగిఉండాలి. (బి) ఇంజన్ బాగుచేయగల్గి ఉండాలి 3 వాహనం విద్యుత్‌పరికరాలకు సంబంధించిన సమాచారం తప్పనిసరిగా తెలుసుకొనివుండాలి వివరణైన మోటారు వాహనాల ఎలక్ట్రిషియన్‌తో అవసరం లేకుండా తప్పులను తెలుసుకుని వాటిని సరిచేయగలిగి వుండాలి 4 మోటారు మెకానిజంలో 3 నుంచి 5 సంవత్సరాల అనుభవం వుండాలి డ్రైవింగ్ లైసెన్సుకూడా కలిగివుండాలి సైన్యంలో గ్రేడు 1 లేక గ్రేడు 2 మెకానిక్‌లుగా అనుభవం వున్నవారికి ప్రాముఖ్యత యివ్వబడుతుంది

సెలక్షన్, క్రీడుపెట్టుద్వారా జరుగును, ఒక సంవత్సరం ప్రొబేషన్ ఉంటుంది

సెక్యూరిటీ రు 300/-లు లేక అప్పుడు నిర్ణయించిన మొత్తం ఉద్యోగంలో చేరేముందు డిపాజిట్ చేయాలి

తెల్లకాగితంమీద ఈ క్రింద పేర్కొనబడిన వివరాలను తెలుపుతూ 1-11-73 తేదీలోపుగా పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు-500001 అను అడ్రసుకు పంపుకోవాలి

(1) ఏ పోస్టుకోసం దరఖాస్తు చేస్తున్నది (2) అభ్యర్థి పూర్తిపేరు (3) పోస్టల్ అడ్రస్ (4) పుట్టినతేదీ (క్రీ॥ శ॥) సం॥ లలో వయస్సు (5) షెడ్యూల్డు కులాలు/షెడ్యూల్డుతెగలు/మాజీ సైనికులు అయిన దరఖాస్తులో పేర్కొనవలెను (షె కు, షె తె చెందినవారయినచో కులముపేరు తెలుపవలెను) (6) విద్యార్హతలు (7) ఇతర అర్హతలు (8) ఏదైనా రంగంలో అనుభవంవుంటే తెలపాలి (9) ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో పేరున మోదుచేసిన వాటి వివరాలు ఎక్స్ఛేంజి పేరు రిజిస్ట్రేషను నెంబరు

స్థలము
తేది

దరఖాస్తుదారుని సంతకం

4, 8 నిబంధనములకు సంబంధించిన సర్టిఫికెట్ కాపీలు (ఒరిజినల్‌కాదు) దరఖాస్తుతోపాటు పంపాలి

davp 710 (674) 73

భూసంస్కరణల కార్యక్రమంలో గ్రామోద్యోగుల పాత్ర
వి. కె. రావు విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 15

గ్రామోద్యోగులు ధాన్యసేకరణలోను, భూమి కౌలుకు పట్టాలు ఇవ్వడంలోను సక్రమంగా వ్యవహరించి భూసంస్కరణల కార్యక్రమానికి తోడ్పడాలని ఈనెల 13 వ తేదీన ఇక్కడ జరిగిన గ్రామోద్యోగుల వార్షిక మహాసభను ప్రారంభిస్తూ గవర్నర్ నందాదాసు శ్రీ వి. కె. రావు కోరారు

స్థానిక పై. యం. హెచ్. ఎ. హాలులో జరిగిన 32 వ వార్షిక మహాసభకు రిసెప్షన్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి ఆర్ కె కృష్ణ అధ్యక్షత వహించారు

ప్రారంభాన గ్రామోద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ డి సత్యన్నారాయణ ఆహ్వానం చెబుతూ గ్రామోద్యోగులు కేవలం ఎన్నులు వసూలుచేసే అధికారులుగా కాకుండా ప్రజలకు సేవ చేసేటట్లుగా వ్యవస్థను మార్చు చేయాలని, సర్వీసు నిబంధనల్లో మార్పు, ఉద్యోగ రక్షణ కలుగ చేయాలని, గ్రామోద్యోగుల సమస్యలను తెలియ చేసారు.

సభలో జిల్లా కలెక్టరు శ్రీ జి కుమార స్వామిరెడ్డి, డి ఆర్ ఓ, శ్రీ ఆనంద కుమార్ ప్రభృతులు పాల్గొన్నారు

జిల్లా స్థాయిలో గ్రామోద్యోగుల సమస్యలు పరిష్కరించుటకు తోడ్పడతామని, గ్రామోద్యోగులు ఏకి నిర్వహణలో వెనకపడకూడదని వారు కోరారు

తెలంగాణా పరగణాల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ నరసింహారావు ప్రసంగిస్తూ, శ్రీ వి కె రావు సహకారం వలన తమ ప్రాంతంలోని గ్రామోద్యోగులు ఎంతో లాభం పొందారని, అందుకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే అమలులోకి వచ్చేటట్లు చూడాలని కోరారు (వి వి)

భీమవరం వార్తలు

భీమవరం, అక్టోబరు 15

భీమవరం పి.డబ్ల్యు.ఐ శ్రీ పి వి కె మూర్తి అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 20 వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు చేయుటకు పాతపెంట్రల్ రైల్వేఎంప్లాయీస్ సంఘం భీమవరం బ్రాంచి కార్యాచరణ కమిటీ నిర్ణయించింది 10 డిమాండ్ల కరపత్రం కూడా ప్రచురించింది

కవర్ల కొరత

స్థానిక పోస్టాఫీసులో కవర్లులేక ప్రజలు చాలాయిబ్బంది పడుతున్నారు

పౌరహక్కుల మహాసభ

పశ్చిమగోదావరి జిల్లా పౌరహక్కుల మహాసభ ఇటీవల శ్రీ శ్రీ అధ్యక్షతన జరిగింది సమావేశంలో శ్రీయుతులు కాశీపతి, ఎత్తిపాటి వెంకటేశ్వరరావు నింగరాజు రామకృష్ణయ్య, కాశా జనార్దనరావు, గారపాటి, కాటా నారాయణరావు ప్రసంగించారు

మురుగుకాల్వ మరమ్మతు

కుంభకోణం

ఉండి సబ్ డివిజన్‌లో చేపట్ట మొగ దిండి మురుగుకాల్వ మరమ్మత్తు నిమిత్తంగా ప్రభుత్వం లక్షయాభై వేలు కాంట్రాక్ట్ చేసి, వారికి కాంట్రాక్టు యిచ్చి వున్నారు. కాని అధ్వాన పరిస్థితిలో పని రూపాయల వసూలు చేసి మిగిలిన సొమ్ము తయారు చేసి డబ్బు తీసారు, కంట్రాక్టర్లు స్వాహా చేసినట్లు, అందుపై బహిరంగ విచారణ జరపమని గ్రామస్థులంతా గవర్నరు సంహాదార్లకు పిటిషనులు పెట్టారు

దొంగతనాలు

భీమవరం పట్టణంలో దొంగతనములు ఎక్కువగా జరుగుచున్నవి పేకాట, క్లబ్బులు ప్రధాన జూదం విస్తృతంగా సాగుచున్నవి పైకిళ్ళు దొంగతనములు ఎక్కువగా జరుగుచున్నవి ఈ సంఘ వ్యతిరేక చర్యలు అరికట్టుటకు పోలీసువారు తగుశ్రద్ధ తీసుకొనుటలేదని, పై అధికారులు కల్పించుకుని పై సంఘ వ్యతిరేక చర్యలను అదుపులోనికి తేవాలని పట్టణ ప్రజలు కోరుచున్నారు

శ్రీ రాజ్ నారాయణ్ ఎంపిక
సబర్‌కాంతా లోక్‌సభ ఉప ఎన్నికలో పోటీకై

అహమ్మదాబాదు, అక్టోబరు 14

గుజరాత్‌లోని సబర్‌కాంతా నియోజకవర్గానికి జరగనున్న లోక్‌సభ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్‌ను గుజరాత్ పార్టీ శాఖ ఎంపిక చేసింది

సి సి, దేశాయ్ మృతి కారణంగా యీ ఉప ఎన్నిక జరగనుంది డిసెంబరు 9 వ తేదీన యీ ఎన్నిక జరుగుతుంది।

గుజరాత్ సోషలిస్టుపార్టీ కార్యవర్గం యీ ఉపఎన్నికలో రాజ్‌నారాయణ్‌ను సి పి రు సమర్థించింది

ఈ ఉపఎన్నికలో ఇతర ప్రతిపక్ష పార్టీల సహకారాన్ని అభ్యర్థించాలని కార్యవర్గం నిర్ణయించింది

కళాశాలల్లో సీట్లకొరత

ఏలూరు, అక్టోబరు 15

కళాశాలల్లో అదనపు సెక్షన్లు ఏర్పాటు చేయకపోతే స్థానిక విద్యార్థులకు సీట్లు లభించే అవకాశం కన్పించడం లేదు

సి ఆర్ రెడ్డి కళాశాలలో 450 సీట్లకు 80 దరఖాస్తులు చేరాయి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240 సీట్లకు 600 దరఖాస్తులు దాఖలైనాయని తెలిసింది

ఈ దరఖాస్తులన్నీ పదవ తరగతి ఉత్తీర్ణత చెందిన వారేచేశారు ఇక మెట్రిక్ ప్యాసైనవారి అవస్థ సోదెత్తికి రావడంలేదు

కళాశాలల అధికారులు అదనపు సెక్షన్లు ఏర్పాటు చేసి, విద్యార్థులందరికి విద్యావకాశం కల్పించడానికి సిద్ధంగాలేరు

ఇందులో పంతి, చేంచేటరీ, ఉపాధ్యాయుల సంఖ్య తగినంతగా లేదని అంటున్నారు.

సెక్షన్‌కు 100 మందిని గరిష్ట సంఖ్యలో చేర్చుకోవచ్చునని, విద్యాశాఖ తెలిసిందని, ఆ మేరకైనా కళాశాలలఅధికారులు విద్యార్థులను చేర్చుకోవడంలేదనివిద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నారు

విద్యార్థుల ఇబ్బందులను విద్యార్థి సమాఖ్య కార్యదర్శి శ్రీ యస్. యస్. హరినాథ్, ఇతర కార్యకర్తలు ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీ జి కుమారస్వామిరెడ్డి దృష్టికి తెచ్చారు

కళాశాలల అధికారులను ఎరిపించి వారితో సంప్రదించి సాధ్యమైనంత ఎక్కువ సాయం చేస్తానని జిల్లాకలెక్టరు వారికి చెప్పారు

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా భామడ్లకాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ విస్తృత సమావేశం ఈ నెల 17 న బాపట్లలో జరుగుతుంది.

ముచ్చటైన అచ్చు పనులకు | స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్ | విజయవాడ-520004, ఫోన్ . 75302

శుభాకాంక్షలు

శ్రీ చుక్కపల్లి శంకరరావు
పైనీర్ ఆటోమొబైల్స్,
గుంటూరు.

వీరు ఈ నెల 21 వ తేదీన రష్యావర్యటనకు బయలుదేరు సందర్భమున ఇవే మా శుభాకాంక్షలు.

ఇండియన్ ఆటో & జనరల్ ట్రేడింగు కంపెనీ — గుంటూరు
ఆంధ్ర ఆటో& అగ్రికల్చరల్ ట్రేడర్సు. — గుంటూరు
పైనీర్ ఫైనాన్స్ కార్పొరేషన్, — గుంటూరు
డీజల్ సర్వీసు కంపెనీ, — గుంటూరు
పాప్యులర్ ఆటోమొబైల్స్. — విజయవాడ
పాప్యులర్ ఆటోమొబైల్స్, ఆటోనగర్, — విజయవాడ
పైనీర్ఆటోమొబైల్స్Estd.1969, స్టేషన్‌రోడ్ — గుంటూరు
పైనీర్ ఆటోమొబైల్స్, — గుంటూరు
కంచేటి పీరయ్య & కంపెనీ — గుంటూరు
బొల్లేపల్లి సత్యన్నారాయణ, ట్రాన్స్‌పోర్టుకాంట్రాక్టర్ — గుంటూరు
పైనీర్ టైర్&జనరల్ ట్రేడింగ్‌కంపెనీ — ఒంగోలు

పై సంస్థల స్టాఫ్ అండ్ మేనేజిమెంటువారు

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 లో
భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?
మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పుదినుసులు మరియు యితర పైరులు
ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు!

వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి శ్రేష్ఠమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది. కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి. వరి, వరి తరితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడటకు శ్రేష్ఠమైన ఎరువు.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో తేలు షత్తకని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియంకూడ ఉంది



చేనుకు చేవ, రైతుకు రొక్కం— గ్రోమోర్



మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి: నీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.

గ్రోమోర్ ఎరువులు వేసినప్పుడు ఫలితం చూడండి: గ్రోమోర్‌లోని నత్రజని అమోనియ రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత, కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది. కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, పరేశ్‌నిదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003

భారత ప్రభుత్వం
అణుశక్తి శాఖ

అడ్వర్టయిజ్‌మెంట్ నెం యస్ యస్. ఎ /11/73 హైదరాబాద్‌లోని అణుశక్తి శాఖ వారి న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్‌లో యీ క్రింది పోస్టులకు 5-11-73 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

స్టేషన్ ఆఫీసర్ : వేతనం రూ. 350-20-500-30-590 - ఇబి - 30-830 (ప్రారంభంలో మొత్తం నెలకి దాదాపు రూ 882/- వేతనం.)

కనీస అర్హతలు, అనుభవం ఫిజికల్ సైన్సెస్‌లో పట్టభద్రులై యుండాలి; నాగపూర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజీ వారి స్టేషన్ ఆఫీసర్స్ కోర్స్ సర్టిఫికేటులో కాని లేదా లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ ఇంజనీర్స్ వారి డిప్లొమాలో కాని ఉత్తీర్ణులై యుండాలి అభ్యర్థులు బాగా పేరు పొందిన ఫైర్ సర్వీస్ సంస్థలో సబ్ ఆఫీసరుగా కనీసం ఐదు ఏండ్లు అనుభవం కలిగివుండాలి. వారికి హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వుండి ఫైర్ ఇంజన్లు ఫైర్ పంపులు మరి యితర అగ్నిమాపక పరికరాల ఆపరేషన్, మెయింటెనెన్స్ విషయాల్లో పూర్తిగా పరిజ్ఞానం కలిగివుండాలి (గృహోపకరణాలు మినహా గృహ వసతి గవర్నమెంటు రూల్స్ ప్రకారం అద్దెపై కల్పించబడును)

అర్హులైన మాజీ సైనికోద్యోగులు, షెడ్యూల్డుకులాలు, తెగల అభ్యర్థులు వున్నట్లయితే వారికి రిజర్వు చేయవలసిన ఖాళీ పోస్టులు అలా పరిగణించబడి భర్తీ చేయబడును

ఇతర ప్రాంతాలనుండి ఇంటర్వ్యూకై పిలువబడిన అభ్యర్థులకు ప్రయాణ భత్యం యివ్వబడును సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, మౌలాలా, హైదరాబాద్-500040 వారినుండి యితర వివరాలతో కూడిన అప్లికేషన్ ఫారాలు పోస్టు ద్వారా పొందవచ్చును వీటికై పోస్టుద్వారా చేసే అభ్యర్థనపై అధికారికి 20-10-1973 నాటికి లేదా అంతకు ముందుగానే చేరునట్లుగా స్వంత చిరునామాతో 3॥ పైసల స్టాంపు అతికించబడిన కవరు (2½ సెం మీ x10 సెం మీ) పై ఈ అడ్వర్టైజ్‌మెంట్ నెంబరు, పోస్టు, వివరాలు పేర్కొని జతపరచి పంపాలి

davp 645 (19 9)/73

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ - సి. రాఘవాచారి, ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R.NO-1398/57.